

## మహిళలచే కేక్ కట్ చేయించిన సర్పంచ్ రమేష్

**ఖానాపురం, మార్చి 8 (వుదయం ప్రతినిధి):**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలోని గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ ఆధ్వర్యంలోని మహిళ వార్డు సభ్యులు మహిళ పారిశుధ్య కార్మికులు పాలకవర్గంతో కలిసి కేక్ కట్ చేసిన మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో సమాన రీతిలో ముందుకు దూసుకు వెళ్తున్నట్లు సర్పంచ్ తెలుపుతూ మహిళలను గౌరవించడం మన సాంప్రదాయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు కందుల రమాదేవి, కామిశెట్టి లక్ష్మి, భూక్య స్రవంతి, ఈలపొంగు కొమురమ్మ,, ఎస్.కె అరిఫా, గుల్లపల్లి మంజుల, ముళ్లపల్లి విజయ్, చలికంటి మల్లికార్జున్, ఎండి అజహర్, సీనియర్ అసిస్టెంట్ పేర్ల రాములు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అహింసకు ప్రతిరూపం మహిళ

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- ఓ సిటీ మైదానంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**వరంగల్, మార్చి 08 వుదయం జిల్లా ప్రతినిధి) :**
అహింసకు ప్రతిరూపం మహిళ అని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్‌లోని ఓ సిటీ క్రీడా మైదానంలో ఆదివారం మేరా యువ భారత్ వరంగల్ ఆధ్వర్యంలో వివిధ రకాల క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డా. సత్య శారద క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్మాట్లాడుతూ మహిళలు ఓర్పు, సహనం, అహింసకు ప్రతిరూపమని అన్నారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. మహిళల సాధికారత సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో మహిళల కోసం 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్ల పరుగుపందెం, మ్యూజికల్ చెయిర్, లెమన్ అండ్ స్పూన్ రన్, తాడు తీయుట (టగ్ ఆఫ్ వార్) వంటి పలు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, అదనపు కలెక్టర్,సంధ్యారాణి, మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్‌కలిసి ప్రారంభించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు మరియు ప్రశంసాపత్రాలను జిల్లా కలెక్టర్ అందజేసి అభినందించారు. మహిళల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ పుష్పలత, జిల్లా యువజన సేవల అధికారి అనిల్ కుమార్, సుబేదార్ రమేష్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, జీసీఐ గాయత్రి, మార్గం మూర్తి, శేషనారాయణ, టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ వరంగల్ ఈస్ట్ కళాశాల డాక్టర్ రాజలక్ష్మి, సమత, వరంగల్ వెస్ట్ కళాశాల డాక్టర్ రాధిక, డాక్టర్ మానస, మేరా యువ భారత్ వాలంటీర్లు వెల్దండి సురేష్, నవీన్ యాదవ్, విజయ్ కుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు. యువత మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మహిళలకు ప్రోత్సాహం అందించారు.




## మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత

- మహిళలకు అన్ని రంగాల్లో సమాన హక్కులు కల్పించాలి.
- ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా ఓడిపోయిన రాజునాయక్.



**ఖానాపురం, మార్చి 8 (వుదయం ప్రతినిధి):**
మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత మహిళలకు అన్ని రంగాల్లో సమాన హక్కులు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శిరసు వంచి పాదాభివందనం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కొత్తూరు గ్రామ ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా ఓడిపోయిన అజ్మీర రాజునాయక్ గ్రామ మండల నియోజకవర్గ జిల్లా రాష్ట్రంలోని ఉన్న మహిళలందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభించిన మేయర్,కలెక్టర్

**హనుమకొండ, మార్చి 08 (వుదయం జిల్లా ప్రతినిధి) :**
గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ కోసం 14 సంవత్సరాలు పూర్తి చేసి 15 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు హెచ్‌పీవీ (HPV) వ్యాక్సిన్ తప్పనిసరిగా ఇప్పించాలని నగర మేయర్ గుండు సుధారాణి సూచించారు.
ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, హనుమకొండలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆదివారం రోజున నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందజేసి, వ్యాక్సినేషన్ ధృవపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. మహిళల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సుమారు నాలుగు వేల రూపాయల వరకు ఖర్చు అయ్యే ఈ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం పేద కుటుంబాల బాలికలకు ఉచితంగా అందించడం ఎంతో శ్లాఘనీయమన్నారు. తల్లుల కమిటీలు, మెప్మా సిబ్బంది, డ్వాక్రా సంఘాలు, కార్పొరేషన్ సిబ్బంది గర్భాశయ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రస్తుతం మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని, ఈ వ్యాక్సిన్ ద్వారా సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించవచ్చని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ఈ హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను 14 సంవత్సరాలు పూర్తి చేసి 15 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు అవగాహనతో ముందుకు వచ్చి తమ పిల్లలకు వ్యాక్సిన్ ఇప్పించడం అభినందనీయమన్నారు. వ్యాక్సిన్ ఇవ్వడానికి ముందు తల్లిదండ్రుల అనుమతి పత్రాన్ని కూడా తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, హనుమకొండ మరియు పరకాల




సామాజిక ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్ అందుబాటులో ఉందని, దశలవారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కూడా విస్తరించనున్నట్లు చెప్పారు. 2006 నుంచే ఈ వ్యాక్సిన్ ప్రైవేట్ రంగంలో అందుబాటులో ఉందని, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.డీఎంహెచ్ఓ డాక్టర్ ఎ. అప్పయ్య మాట్లాడుతూ జిల్లాలో 7,000 మందికి పైగా బాలికలను గుర్తించినట్లు తెలిపారు. ఎలాంటి అపోహలకు లోనవకుండా ప్రతి ఒక్కరూ ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు.
మొదటి రోజు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, హనుమకొండలో 17 మంది బాలికలకు, పరకాలలో 12 మంది బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించారు.
ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ ఎ. అప్పయ్య, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ చంద్రారెడ్డి, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఆర్ఎంఓ డాక్టర్ మంజుల, డీటీసీఓ డాక్టర్ హిమబిందు, ఇంచార్జ్ డీఐఓ డాక్టర్ జ్ఞానేశ్వర్, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ప్రభుదాస్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మానస రెడ్డి, డాక్టర్ అనిల్, డాక్టర్ గీత, డెమో వి. అశోక్ రెడ్డి, హెచ్ఈఓ చంద్రశేఖర్, జీఎంహెచ్ మరియు పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు నరేందర్ రెడ్డి ని సన్మానించిన మామిండ్ల రాజు



**హనుమకొండ టౌన్, మార్చి 08 (వుదయం ప్రతినిధి) :**
రాజ్యసభ సభ్యుడిగా నూతనంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి ని 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం రోజున హైదరాబాద్‌లోని వేం నరేందర్ రెడ్డి నివాసానికి వెళ్ళిన కార్పొరేటర్, వారికి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మామిండ్ల రాజు మాట్లాడుతూ.. వేం నరేందర్ రెడ్డి రాజ్యసభకు ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వారి అనుభవం, నాయకత్వ పటిమ దేశ సభలో రాష్ట్ర సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఆకాంక్షించారు. ఈ పదవి ద్వారా వారు ప్రజలకు మరింత చేరువ కావాలని కోరుకుంటూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా శక్తి ముందు అంతా పటా పంచలే



- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.
- ఆర్ఎంపి పిఎంపి వైద్యుడు గోవిందు కుమారస్వామికవిత.


**ఖానాపురం, మార్చి 8 (వుదయం ప్రతినిధి):**
మహిళా శక్తి ముందు అంతా పటా పంచలేని ఆర్ఎంపి పిఎంపి వైద్యుడు గోవిందు కుమారస్వామికవిత దంపతులు తెలిపారు.మండలంలోని మనుబోతులగడ్డ గ్రామంలో ఆర్ఎంపి వైద్యుని ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలలోని గ్రామ సర్పంచ్ ఆబోతు శ్రీలతఅశోక్ యాదవ్ ఆధ్వర్యంలో మహిళలచే కేక్ కట్ చేసి గ్రామ పరిధిలోని వివిధ విభాగాలకు చెందిన మహిళలను శాల్వలతో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్లు కుమారస్వామికవిత దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గొడుగు రమ యాకన్న, లేడీ కానిస్టేబుల్ సరిత, ఏఎన్ఎం తేజావత్ పరోశిని, అంగన్వాడీ టీచర్ కవిత, ఆశా వర్కర్ వేల్పుల దేవేంద్ర, మహిళలు ములుకుంట్ల మాధవి, అల్లం సంధ్య, ఎస్ కే ఫరీదా, మర్రి అయిలమ్మ, వరీకుప్పల రజిత తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవల కు గుర్తింపుగా భీమనాధుని కి దక్కిన గౌరవం



**జయశంకర్ భూపాలపల్లి మార్చి, 08(వుదయం జిల్లా ప్రతినిధి):**
చేసిన సామాజిక సేవలకు భీమనాధుని సత్యనారాయణకు సేవా రత్న నేషనల్ అవార్డ్ గ్రహీతగా అరుదైన గౌరవం దక్కింది జయశంకర్ భూపాలపల్లి సింగరేణి ఓసి 3లో ఫిట్టర్ పనిచేస్తున్న భీమనాధుని సత్యనారాయణ తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా,పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా బీసీ జిల్లా నాయకుడిగా బీసీ ల ఐక్యత కోసం కృషి చేస్తూ చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వానికి విన్నవిస్తూ భూపాలపల్లి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజల సమస్యలు ఎక్కడున్నా అక్కడికి వెళ్లి అవి పరిష్కరించే విధంగా సంఘానికి సంఘం సభ్యులకు ఎనలేని సేవలు అందించారు అనేకమంది పేదలను ఆదుకునే విధంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో భీమనాదుని సేవలను గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ కుమారస్వామి ఆధ్వర్యంలో బి, ఎస్, ఏ, నేషనల్ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా సేవా రత్న నేషనల్ అవార్డ్ ను ఈ నెల 15 తేదిన తిరుపతిలోని జి ఎస్ కె ఆర్ భవన్ సి పి ఐ, కార్యాలయం వద్ద అవార్డును సత్యనారాయణ కు ప్రధానం చేయనున్నారు భీమనాధుని సత్యనారాయణ సేవా రత్న నేషనల్ అవార్డ్ గ్రహీతగా ఎంపిక కావడంతో భూపాలపల్లి ప్రజలు కార్మికులు వివిధ కుల సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు

## నూతన చైర్మన్ కు ఘన సన్మానం



**పరకాల మార్చి 8 (వుదయం ప్రతినిధి):**
పరకాల పట్టణ పురపాలక సంఘం నూతన చైర్మన్ గా ఎన్నికైన పావుశెట్టి సునీల్ కుమార్ ని పరకాల సిటిజన్ ఫోరం, శ్రీ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ నాగబండి విద్యాసాగర్ ఆధ్వర్యంలో బోకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, ఆర్య సంఘ కన్యకా పరమేశ్వరి ఆలయ సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, ఎర్రం లక్ష్మణ్, శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పరకాల పురపాలక సంఘ కౌన్సిలర్లు కొయ్యడ శ్రీనివాస్ బండి శ్రీధర్, దశరథం పాల్గొన్నారు.

## మహిళా కానిస్టేబుల్ ను సన్మానించిన సర్పంచ్ నాయకులు



**ఖానాపురం మార్చి 8 (వుదయం ప్రతినిధి):**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లోని విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టే సరితను సర్పంచ్ జాటోత్ వినోద్ కుమార్, గౌరవ అధ్యక్షుడు పిండి కుమార్ తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాటోత్ సదర్ లాల్ , వసురం, భద్రు, పోలీస్ సిబ్బంది సుమన్, రమేష్ హోంగార్డ్ ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



**రాయపర్తి మార్చి 8 వుదయం ప్రతినిధి:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని శనివారం రాయపర్తి గ్రామపంచాయతీ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ ప్రథమ పౌరురాలు గారే సహేంద్ర పాల్గొనీ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గ్రామపంచాయతీ ఆవరణలో అంగన్వాడి టీచర్ గ్రామ పంచాయతీ మహిళ మల్టీపర్పస్ వర్కర్స్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గారి సహేంద్ర మాట్లాడుతూ ఒక స్త్రీ చదువుకుంటే ఒక కుటుంబం బాగుపడుతుంది. ఒక కుటుంబం బాగుపడితే సమాజ మారుతుంది సమాజం మారితే దేశం అభివృద్ధి చెందుతుంది అటెండర్ నుండి ఐఏఎస్ వరకు, వార్డ్ మెంబర్ నుండి రాష్ట్రపతి వరకు, గృహిణి నుండి అంతర్జాతీయ శాస్త్రవేత్త వరకు ప్రతి రంగంలోనూ స్త్రీ తన సామర్థ్యాన్ని నిరూపించుకుంటుంది. ఒక ఇల్లు బాగుండాలన్న చెడిపోవాలన్నా ముఖ్య కారణం స్త్రీలు, శారీరకంగా మానసికంగా అత్యంత బలవంతులు వారి సహన శక్తి పట్టుదల కుటుంబం కోసం వారు చేసే త్యాగాలు అమోఘం. ప్రతి స్త్రీ ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి,మహిళా దినోత్సవ కార్యక్రమం మహిళల అభ్యున్నతి కోసం జరుపుకునే కార్యక్రమం.. మహిళలందరికీ ప్రత్యేకంగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మచ్చ రమేష్, పంచాయతీ కార్యదర్శి పల్లె వినోద్, అంగన్వాడి టీచర్ శశికళ, బిల్ కలెక్టర్ కారుపోతుల రామచంద్రయ్య, మల్టీపర్పస్ వర్కర్స్ కొండేటి రాజు ,రాజు తాటికాయల సమ్మయ్య, కోమల, ఐలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణపై నిర్లక్ష్యం వద్దు



- తడి, పొడి, హానికర వ్యర్థాలను వేరు చేయాలి
- మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్

**రాయపర్తి, మార్చి 08 వుదయం ప్రతినిధి:**
ప్రజలు తమ ఆరోగ్యం గ్రామాల పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకుని తడి, పొడి హానికర చెత్తపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని రాయపర్తి మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ పిలుపునిచ్చారు.ఆదివారం మండలంలోని కాట్రపల్ల కొలన్ పల్లి కొత్తూరు గ్రామ పంచాయతీల్లో పర్యటించి, పారిశుధ్య నిర్వహణపై ప్రజలకు, మహిళా సంఘాలకు సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్దనే చెత్తను వర్గీకరించడం అలవాటు చేసుకోవాలని సూచించారు.తడి చెత్త: వంటగది వ్యర్థాలు, మిగిలిపోయిన ఆహారం, పండ్లు, కూరగాయల తొక్కలను ఆకుపచ్చ బుట్టలో వేయాలి.పొడి చెత్త: ప్లాస్టిక్ కవర్లు, సీసాలు, పేపర్లు, అట్టపెట్టెలను నీలం రంగు బుట్టలో వేయాలి.హానికర వ్యర్థాలు: వాడిన మాస్కులు, శానిటరీ నాప్‌కిన్లు, డయాపర్లు, బ్లేడ్లు, బ్యాటరీలను వేరుగా ఉంచి పంచాయతీ ట్రాక్టర్‌కుఅందించాలి."పరిశుభ్రమైన గ్రామం ఆరోగ్యవంతమైన సమాజం అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ సహకరించాలి. మురుగు కాలువల్లో చెత్త వేయకుండా, నేరుగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌కే అందించాలి" అని ఎంపీఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాట్రపల్లి సర్పంచ్ పద్మ, కోలన్ పల్లి సర్పంచ్ ఎల్లమ్మ. కొత్తూరు సర్పంచ్ స్వప్న , ఉపసర్పంచులు మునిగాల శ్రీధర్, చిప్ప శ్రీనివాస్ మరియు గుండ్లపల్లి మధు, వార్డు సభ్యులు , గ్రామైక్య సంఘం ప్రతినిధులు గ్రామ స్థాయి ఉద్యోగులు మరియు పంచాయితీ కార్యదర్శులు రాజేందర్, రాజేష్, అస్మా తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**ధర్మసాగర్ మార్చి 08 ( వుదయం ప్రతినిధి ):**
ఈరోజు ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ నందు ఇన్స్పెక్టర్ కె. శ్రీధర్ రావు పోలీస్ స్టేషన్లో పనిచేసే మహిళ సిబ్బందిని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, సత్కరించి వారికి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఈ. నరసింహారావు, ఎస్ ఐ దిలీప్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




- కేక్ కట్ చేసిన వరంగల్ డీసీసీ అధ్యక్షులు మహమ్మద్ ఆయుబ్



**వరంగల్ టౌన్, మార్చి 08 (వుదయం ప్రతినిధి) :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ నగరంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్ మహమ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ మహిళలతో కలిసి కేక్ కట్ చేసి, మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి తమ ప్రతిభను చాటుకుంటున్నారని అన్నారు. మహిళల సాధికారతకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్ను ప్రమీల, జన్ను జయ, జన్ను ప్రభ, గోడిశెల వినోద, ఇమ్మడి సరోజ, మాధాసి పద్మ, తదితర మహిళ నాయకులు పాల్గొన్నారు.

## మహాదేవపూర్ గ్రామ ప్రజలకు పోలీస్ శాఖ హెచ్చరిక

- ఎస్సై పవన్ కుమార్



**జయశంకర్ భూపాలపల్లి మార్చి 08(వుదయం జిల్లా ప్రతినిధి):**
మహాదేవపూర్ పరిధిలోని ఇసుక క్వారీలకు సంబంధించిన వ్యవహారంపై పోలీస్ శాఖ గ్రామ ప్రజలకు హెచ్చరిక జారీ చేసినట్లు మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు మహాదేవపూర్ పరిధిలో రెండు గ్రూపుల మధ్య వివాదం కారణంగా ఇసుక క్వారీలలో ఎవరూ తమ సొంత నిర్ణయాలతో ఇసుక లారీలపై టార్పాలిన్ పట్టా లెవలింగ్ చేయడం పూర్తిగా నిషేధించబడినదని స్పష్టం చేశారు నిబంధనలను అతిక్రమించి ఎవరైనా లారీలపై లెవలింగ్ చేసి డ్రైవర్ల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ప్రజలు ఎవరూ కూడా సొంత నిర్ణయాలకు పోకుండా చట్టాన్ని గౌరవించి సహకరించాలని ఆయన కోరారు.



## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్

**వరంగల్, మార్చి 08 (వుదయం ప్రతినిధి) :**
వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల) ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి ఆదివారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపర్చినఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు.ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో కలెక్టరేట్ ఏవో విశ్వ ప్రసాద్, తహసీల్దార్ శ్రీకాంత్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుండి శ్యామ్, ఏ ఐ ఎం ఐ ఎం నుండి ఫైజోద్దీన్, బిజెపి నుండి హరిశంకర్, వైఎస్సార్ సిపి నుండి రజనీకాంత్, బి ఎస్ పి నుండి అనిల్ తదితరులు పాల్గొన్నారు.




## ఎంపీ వద్దిరాజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు

**ఖమ్మం వుదయం బ్యూరో మార్చి 8**

మహిళల చిరకాల కోరిక మేరకు వచ్చే ఎన్నికల్లో 33% రాజకీయ రిజర్వేషన్లు అమలు కావడం తథ్యమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందడంలో బీఆర్ఎస్ ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి సిఫార్సు చేసిన సందర్భాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో రిజర్వేషన్స్ అమలవుతాయని అసెంబ్లీ, పార్లమెంటులో మహిళల ప్రాతినిధ్యం మరింత పెరగడం తథ్యమని ఎంపీ రవిచంద్ర ధీమాగా చెప్పారు. ఈ సందర్భంగా వద్దిరాజు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ వాణీదేవి, మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, కరీంనగర్ జెడ్పీ మాజీ ఛైర్ పర్సన్ తుల ఉమ, సీనియర్ నాయకురాళ్లు శ్రీదేవి, అరుణక్క తదితరులను ఎంపీ వద్దిరాజు శాలువాలతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.


## మల్లన్న స్వామి జాతర మహోత్సవం స్వామి వారికి పట్టు వస్త్రాల సమర్పణ...

### స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల మార్చి 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం పెద్దాపూర్ గ్రామంలో గల మల్లన్న స్వామి జాతర మహోత్సవం సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ స్వామి వారి కృప కటాక్షాల వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆది శ్రీనివాస్



కోరుట్ల మార్చి 08 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామంలో శ్రీ భక్త ఆంజనేయ స్వామి నూతన దేవాలయం నవగ్రహా విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టారు పెట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా విచ్చేసిన ప్రభుత్వ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు అర్చకులు వేదమంత్రోచాలనతో ప్రత్యేక పూజలు చేపట్టి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు అనంతరం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆ స్వామివారి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య మహిళా కార్మికులకు చీరలు పంపిణీ



దమ్మపేట మార్చి 8 (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం , మందలపల్లి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య మహిళా కార్మికులకు ఆదివారం సత్తుపల్లి కి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ ప్రమీల, మహిళా దినోత్సవం సందర్భంగా చీరలు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం ఇదే రోజున కార్మిలకులకు చీరలను పంపిణీ చేస్తున్నానని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు పగడాల రమాదేవి, బజ్జూరి శ్రీనివాసరావు, పగడాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని



**కామారెడ్డి, మార్చి 8 (వుదయం):** కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని ఎం.అఖిత జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికై కళాశాల కీర్తి ప్రతిష్టలను చాటింది. ఈ మేరకు కళాశాల ఇన్చార్జి ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ జి. శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో నిర్వహించిన జాతీయ స్థాయి ఎంపిక పోటీలలో బీఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థిని ఎం.అఖిత అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి, జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ నెల 17వ తేదీన కేరళ రాష్ట్రంలోని కొట్టాయం ఎంజియు వేదికగా జరగనున్న 'సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్' లో అఖిత పాల్గొని విశ్వవిద్యాలయం తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. విద్యార్థిని అఖిత సాధించిన ఈ విజయం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 'విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడల్లో కూడా రాణించడం ఎంతో గర్వకారణం. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా, మానసిక వికాసానికి, క్రమశిక్షణకు, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడానికి దోహదపడతాయన్నారు. అఖిత సాధించిన ఈ విజయం మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని, చదువుతో పాటు క్రీడలను కూడా కెరీర్‌గా ఎంచుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని అఖితను కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. కిష్టయ్య, అధ్యాపక బృందం, ఆఫీస్ సిబ్బంది,

తోటి విద్యార్థులు ఘనంగా అభినందించి, కేరళలో జరిగే పోటీలలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# స్త్రీ సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

- స్త్రీ భూదేవితో సమానం
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ జాతికి పాదాభివందనం
- పార్టీలో దివ్యాంగుల సెల్ ఏర్పాటుకు కృషి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్




ఖమ్మం వుదయం బ్యూరో, మార్చి 8 : కాంగ్రెస్ పార్టీ అన్ని వేళలా స్త్రీ సంక్షేమానికి కట్టుబడి ఉందని, స్త్రీ భూదేవితో సమానమని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ జాతికి పాదాభివందనం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని మహిళా దివ్యాంగురాళ్లతో వారి అధ్యక్షులు భవాని చౌదరి, కాంగ్రెస్ జిల్లా నాయకులు వేల్పుల మురళి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నూతి సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు... మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల వలన నేటి ప్రభుత్వం ఆర్థిక పరిస్థితుల కొంత ఆలస్యం మాత్రమే, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామన్నారు. దివ్యాంగుల పెన్షన్లు పెంచడానికి ప్రభుత్వానికి గుర్తు చేస్తామని తెలిపారు. జిల్లాలో సుమారు 36 వేల మంది దివ్యాంగులు ఉన్నారని కాంగ్రెస్ పార్టీ వారి కొరకు ప్రత్యేక సెల్ ఏర్పాటుచేసి కమిటీని నియమించి రాజకీయంగా చైతన్యం చేస్తామని హామీ ఇచ్చారు. స్త్రీని గౌరవించడం మన సాంప్రదాయం అన్నారు. స్త్రీ ఓర్పుకు మారుపేరని తెలిపారు. ఎన్ని సమస్యలు వచ్చినా తన కుటుంబాన్ని చక్కదిద్దటం స్త్రీ బాధ్యతగా వ్యవహరిస్తుందని గుర్తు చేశారు. దివ్యాంగుల పెన్షన్లు పెంచడంతోపాటు ఉపాధి వారి పిల్లల చదువులకు కావలసిన ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని ఖమ్మం ప్రెస్ క్లబ్ లో వికలాంగ మహిళలకు స్వీట్లు పంచి శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం అధ్యక్షురాలు భవాని చౌదరి, తేలూరి సుజాత, మేరుగు నాగమణి, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేల్పుల మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెంచాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చ్ 08 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో గ్రామీణ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఆదివారం చుంచుపల్లి మండలం నందతండా గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్‌ను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న కార్యకలాపాలను పరిశీలించారు. గ్రామంలో ఉత్పత్తి అయ్యే ప్లాస్టిక్ వ్యర్థాలను సక్రమంగా సేకరించి శుద్ధి చేసి వినియోగించే విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ స్థాయిలో వ్యర్థాల వర్గీకరణ, సేకరణ, నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.

అనంతరం సుజాతనగర్ మండలం సీతంపేట బంజారా గ్రామపంచాయతీలో స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామస్థులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో తడి వ్యర్థాలు , పొడి వ్యర్థాలు వేర్వేరుగా వర్గీకరించి ఇవ్వడం ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉండటానికి సహకరించాలని ప్రజలకు సూచించారు. వ్యర్థాలను సరైన విధంగా వేరు చేయడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానం సాధ్యమవుతుందని తెలిపారు.

స్వయం సహాయక సంఘాల మహిళలు గ్రామ స్థాయిలో పరిశుభ్రత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వ్యర్థాలను సరైన పద్ధతిలో నిర్వహించడం ద్వారా గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా మార్చుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పీఓ, స్వచ్ఛ భారత్ మిషన్ కన్సల్టెంట్, సంబంధిత ఎంపీడీవోలు, గ్రామ సర్పంచులు, స్వయం సహాయక సంఘాల మహిళలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



## కోరుట్ల బస్టాండ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...

కోరుట్ల మార్చి 08 (వుదయం ప్రతినిధి) అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కోరుట్ల బస్టాండ్ లో డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ముందుగా మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళల యొక్క గొప్పతనం గురించి మాట్లాడారు అనంతరం మహిళా కండక్టర్ ఉద్యోగులను రెగ్యులర్ ప్రయాణికులు బస్టాండ్ అవుట్సోర్సింగ్ మహిళా ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసి శాలువాలు బహుమతులతో సన్మానించారు ఈకార్యక్రమంలో ఆఫీస్ సుపరెండెంట్ గంగారాం అకౌంట్స్ సుపరెండెంట్ బాబు మెకానికల్ సురేందర్ సెక్యూరిటీ విభాగం ఉద్యోగులు ప్రయాణికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం...

### నూతన గృహప్రవేశ వేడుకల్లో జువ్వాడి నర్సింగరావు





కోరుట్ల మార్చి 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం ఆదివారం చేపట్టగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నెరవేరని పేద మధ్య తరగతి ప్రజల కల సహకారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందని ప్రొసిడింగ్ పత్రాలను తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు ఇంటి నిర్మాణం ఏ విధంగా జరుగుతే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయని కావున ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ యజమానులు తదితరులు పాల్గొన్నారు

# అమెరికా-ఇజ్రాయిల్ సామ్రాజ్యవాదం ఇరాన్ పై చేస్తున్న అధర్మ యుద్ధాన్ని వెంటనే నిలిపివేయాలి



నల్లగొండ **మార్చి 8 (వుదయం):** ఇరాన్ పై అమెరికా-ఇజ్రాయిల్ చేస్తున్న సామ్రాజ్యవాద అధర్మ యుద్ధాన్ని వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల ఉమ్మడి వేదిక ఆధ్వర్యంలో నల్లగొండలోని క్లాక్ టవర్ సెంటర్ లో(తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం) వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రెండు తెలుగు రాష్ట్రాల గౌరవాధ్యక్షురాలు విమలక్క మాట్లాడుతూ..... అమెరికా,ఇజ్రాయిల్ దేశాలు ఆధిపత్యం కోసం ఇరాన్ పై దాడులు చేస్తూ వందలాది మందిని హత్య చేస్తుందన్నారు. యుద్ధనీతిని మరచి హాస్పిటల్స్,బడుల మీద బాంబులు వేస్తూ చిన్న పిల్లలను సైతం హతమారుస్తున్నారని వీరి చర్య అత్యంత దుర్మార్గమైనదన్నారు. అణ్వస్త్రాలు ఉన్నాయని నెపంతో దాడులు చేస్తూ గల్ఫ్ దేశాలు అన్నింటిని తన గుప్పిట్లో పెట్టుకోవడానికి అమెరికా యుద్ధాలు చేస్తుందన్నారు. వినని దేశాల మీద బాంబు దాడులు ప్రయోగిస్తూ హత్యలు కొనసాగిస్తూ తన అనుకూలులతో ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవాలని ప్రయత్నం చేస్తుందని, అందులో భాగమే ఈ యుద్ధాలన్నారు. మా దగ్గర అపరిమితంగా ఆయుధాలున్నాయని ఎవరైనా నేను(అమెరికా)చెప్పింది వినకుంటే ఇలాంటి పరిణామాలే జరుగుతాయని హెచ్చరించడం సరైంది కాదన్నారు. ఐక్యరాజ్యసమితిని కూడా లెక్కచేయకుండా వ్యవహరించే ట్రంపు నరహంతకుల వరుసలో చేరాడని, చర్చలకు సిద్ధమని ఇరాన్ అంటున్న వారి మాటలను లెక్కచేయకుండా యుద్ధమే పరిష్కారం అన్నట్లు ప్రపంచ దేశాలకు హెచ్చరిక చేస్తూ ఆయిల్ కంపెనీలు ఉన్న దేశాలన్నింటిని తన గుప్పిట్లో పెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని ఇలాంటి చర్యలను ప్రజలు, ప్రజాస్వామికవాదులు మేధావులు ఖండించాలని కోరారు. అట్లాగే సామ్రాజ్యవాద అధర్మ యుద్ధాల్లో బలవుతున్న పిల్లలు, స్త్రీలు,అమాయకులను కాపాడుకోవాలని,స్త్రీ పురుషులకు సమాన పనికి సమాన వేతనంకై పోరాడాలని పిలుపు నిచ్చారు. కుల-వర్గ పితృస్వామ్య దోపిడీ అంతంకై పోరాడాలన్నారు. పితృస్వామ్య సంస్కృతి, ఆర్థిక-రాజకీయ పెత్తనం నశించాలన్నారు. ఇరాన్ పై, పశ్చిమాసియా పై సామ్రాజ్యవాద దాడులను వెంటనే నిలిపివేయాలని, ప్రజలు శాంతి-ఉపాధి -అభివృద్ధిని కోరుకుంటున్నారని, విధ్వంసకర యుద్ధాలను ఆపాలని డిమాండ్ చేశారు. మార్చి 8 పోరాట స్ఫూర్తిని, సావిత్రిబాయి సామాజిక విప్లవకృషిని ఎత్తి పడదామంటూ, సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి కృషితో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పర్శ అధ్యయన వేదిక నాయకులు: కాకి భాస్కర్, మానవ హక్కుల వేదిక జిల్లా ఉపాధ్యక్షులు: చింతమల్ల గురూజీ, మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు: వీరస్వామి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలు: సి.అనిత, ాణుాఖ రాష్ట్ర నాయకులు: పల్లెబోయిన జానీ, రైతు-కూలీ సంఘం నాయకులు : బొమ్మ కంటి కొమరయ్య బంటు రామలింగయ్య వెంకటేశ్వరరావు, మరియు జహీరా బేగం, రాజు, వెంకటయ్య, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు కాంగ్రెస్ పెద్దపీట

***మంత్రి వర్గంలోనూ ఇద్దరు మహిళ మంత్రులు***
***ఇలా మరే ప్రభుత్వం చోటు కల్పించలేదు***
***జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్***
***జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దెబ్బల సౌజన్య ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు***
***ఖమ్మం వుదయం బ్యూరో మార్చి 8***

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మహిళా పక్షపాతి ప్రభుత్వం అని ప్రభుత్వ అన్ని పథకాలకు మహిళా పేరు మీదనే అమలు జరుగుతుంటాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఆదివారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ.... మహిళా దినోత్సం అని చాలా సామాన్యంగా అనే ఈ రోజుకు ఎంతో ప్రత్యేకత ఉంది అని అన్నారు.వాస్తవానికి ఇది 'అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం'. కాలక్రమంలో ఇది మహిళా దినోత్సవంగా పిలువబడుతుంది అని అన్నారు.అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం యాదృచ్ఛికంగా జరగడం లేదు. దీని వెనుక ఎన్నో ఏళ్ల నాటి చరిత్ర ఉంది. ఎన్నో కార్మిక పోరాటాలు, ఆందోళనలు, నిరసనలు, నినాదాలు, ఎంతోమంది మహిళల త్యాగాలు ఇందులో ఉన్నాయనీ గుర్తు చేశారు. మహిళల కోసం మహిళలే గొంతు ఎత్తి, రోడ్డు మీదకు వచ్చి ఒక్కటిగా పోరాడిన సమిష్టి పోరాటతత్త్వం ఇందులో ఉంది అని అన్నారు. మహిళా కార్మికోద్యమానికి 1908లో బీజాలు



పడ్డాయని, తక్కువ పని గంటలు, సరైన వేతనం, ఓటు వేసే హక్కు కోసం న్యూయార్క్ సిటీలో 15 వేల మంది మహిళలు మొదటిసారిగా ప్రదర్శన చేశారని అన్నారు.ఈ మహిళల డిమాండ్లను దృష్టిలో పెట్టుకుని అమెరికాలోని సోషలిస్టు పార్టీ 1909వ సంవత్సరంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించడం జరిగింది అని తెలిపారు. ఈ మహిళా దినోత్సవాన్ని జర్మన్ మార్క్సిస్ట్ సిద్ధాంతకర్త, కమ్యూనిస్ట్ కార్యకర్త క్లారా జెట్కిన్ అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించాలని ఆలోచన చేశారు. కోపెన్‌హెగెన్ నగరంలో 1910లో జరిగిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్' సమావేశంలో ఆమె ఈ ప్రతిపాదన చేశారు. 17 దేశాల నుంచి ఈ సదస్సుకు హాజరైన 100 మంది మహిళలు క్లారా జెట్కిన్ ప్రతిపాదనను ఏకగ్రీవంగా అంగీకరించారనీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని తొలిసారి నిర్వహించారు. 1975వ సంవత్సరంలోనే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి అధికారికంగా నిర్వహించింది. అలాగే ప్రతి ఏటా ఏదో ఒక ఇతివృత్తం (థీమ్)తో ఈ దినోత్సవాన్ని కల్పించడం, జ్ఞానం, వనరులు మరియు అనుభవాలను పంచుకుని ఒకరికొకరు సహాయం చేసుకోవడం అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు సహచర మంత్రి వర్గ సభ్యుల సహకారంతో ప్రభుత్వ పథకాలను ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరుతో మంజూరి,మహిళలను మహారాణులను చేయాలని ప్రజాపాలన గావిస్తున్న ప్రభుత్వం మహిళలను లక్షాధికారులను చేసే ఉద్దేశంతో డ్వాక్రా గ్రూప్ లకు వడ్డీ లేని రుణాలు, బస్సుల కొనుగోలు చేయించి వాటిని ఆర్ టి సి అద్దెకితీసుకోవటం తద్వారా మహిళా ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తున్నామని అదే విధంగా మహిళలకు ఆర్ టి సి బస్ లలో ఉచిత ప్రయాణం, గాస్ సబ్సిడీ అనేక మహిళాభివృద్ధి పథకాలు చేపడుతున్నామని అన్నారు.అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి,మహిళామణులకు సన్మానం చేసినారు.
ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

– మహిళలను సన్మానించిన కౌన్సిలర్ ఇంద్రసేన



**జిన్నారం మార్చి 8(వు దయం ప్రతినిధి)**
గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని 15 వార్డు కిష్టయ్యపల్లి లో కౌన్సిలర్ సందయ్య గారి ఇంద్రసేన ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను గౌరవించి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని వారిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ ప్రభావతి శ్రీనివాస్ మహిళలు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**56 మంది విశిష్ట మహిళలకు సన్మానాలు...**



జగిత్యాల మార్చి 08 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను నిర్వహించారు ఆదివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో జరిగిన ఇట్టి వేడుకల్లో జిల్లాలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ధర్మపురి సిడిపిఓ బి వాణిశ్రీ బీసీ మహిళా జేఏసి జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి గంగం జలజ న్యూట్రిషియన్ బద్ది పవిత్ర విద్యావేత్త ఎం ప్రణీత రెడ్డి ఐసిడిఎస్ సుప్రవైజర్ శైలజ వయోవృద్ధ చట్టం సెక్షన్ అసిస్టెంట్ పద్మజ ఏసిడిపిఓ మౌనిక సామాజిక సేవకురాలు బక్కశెట్టి లక్ష్మి రజిత శ్యామల కాంతమ్మ జమున లత నీలిమ అంజలి తధితర 56 మంది విశిష్ట మహిళలను మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్ సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ రిటైర్డ్ తహసీల్దార్ పి హన్మంత్ రెడ్డి ల చేతుల మీదుగా శాలువాలతో మెమెంటోలతో సన్మానించారు ఈసందర్భంగా సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నినాదం ఇంగ్లీష్ లో గివ్ టూ గేన్ అని అంటే ఇస్తేనే సాధిస్తాం పంచుకుంటేనే అభివృద్ధి సాధ్యం అనే సందేశం అన్నారు సమాజంలో మహిళలందరూ మహారాణుల్లాగా వెలుగొందుతూ తమ జీవితాల్లో కొత్త వెలుగులు నింపుకోవాలని కోరారు మహిళా చట్టాలపై వృద్ధుల సంరక్షణ చట్టంపై న్యాయవాది సీనియర్ సిటిజన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సఖీ సేవలపై సఖీ అడ్మినిస్ట్రేటర్ కే లావణ్యలు వివరించారు భరోసా చట్టం పై రిటైర్డ్ తహసీల్దార్ పి హన్మంత్ రెడ్డి పచ్చదనం పరిశుభ్రత పై రిటైర్డ్ జిల్లా అటవీ శాఖ అధికారి పూసాల అశోక్ రావు పొదుపు పై రిటైర్డ్ జిల్లా కో ఆపరేటివ్ అధికారి బొల్లం విజయ్ వ్యవసాయ మార్కెట్ అంశం పై రిటైర్డ్ మార్కెటింగ్ గ్రేడ్ వన్ సెక్రటరీ గౌరిశెట్టి విశ్వనాథంలు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం అసోసియేషన్ అధ్యక్షులు బొల్లం విజయ్ ఉపాధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి పూసాల అశోక్ రావు సంయుక్త కార్యదర్శి ఎండి యాకూబ్ నాయిని సంజీవ రావు ఉప్పుగళ్ళ మురళి సయ్యద్ యూసుఫ్ ఎండి ఎక్బాల్ యాకూబ్ హుస్సేన్ ధర్మపురి అధ్యక్షులు గంగాధర్ బుగ్గారం కార్యదర్శి దుబ్బేశం పట్టణ మానాల కిషన్ కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చిరెడ్డి జగిత్యాల డివిజన్ అధ్యక్షులు బి రాజేశ్వర్ మల్యాల అధ్యక్షులు ముకుంద దేవారెడ్డి గొల్లపల్లి అధ్యక్షులు వీరారెడ్డి రాయికల్ అధ్యక్షులు యేన్నమనేని వేణుగోపాల్ రావు సీనియర్ సిటిజన్స్ జిల్లా డివిజన్ మండలాల గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

***అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...***
***రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్***

జగిత్యాల మార్చి 08 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలోని ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వయోవృద్ధులు వికలాంగులు ట్రాన్స్ జెండర్ సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా గ్రామంలోని మణిదీప వినాయక గ్రామ పరస్పర సహాయక పొదుపు పరపతి సహకార సంఘం నూతన భవనాన్ని ప్రారంభించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి లక్ష్యమని తెలిపారు మహిళల సాధికారత కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు ఎ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే మహిళలకు అండగా ఉండాలనే సంకల్పంతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంపై తొలి సంతకం చేసి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారని తెలిపారు మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని



పేర్కొన్నారు మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు నడిపించే అవకాశాలు పెట్రోల్ బంకులు సోలార్ పవర్ ప్లాంట్లు వంటి ఉపాధి అవకాశాలను కల్పిస్తూ మహిళలను ఆర్థికంగా బలంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు రాజారాంపల్లి గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తాను పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు గ్రామంలో మటన్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయడంతో పాటు మరిన్ని అభివృద్ధి పథకాలు తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత డీఆర్‌డీఓ రఘువరన్ మార్కెట్ కమిటీ చైర్మన్ గోపిక మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు గా ఎన్నికైన మధు కుమార్

అలంపూర్ మా ర్చి 08 (వుదయం ప్రతినిధి)
గద్వాల జిల్లా అయిజ పట్టణ అధ్యక్షుడు గా సి. మధు కుమార్ ను నియమిస్తున్నట్లు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి తెలిపారు. బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ ఆదేశాల మేరకు సి.మధు కుమార్ ను పట్టణ అధ్యక్షుడుగా ఎంపిక చేసి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కొత్తగా పట్టణ అధ్యక్షుడు గా ఎన్నికైన మదుకుమార్ కు పార్టీ నాయకులు, కార్యకర్తలు సహకరించి పట్టణంలో పార్టీని బలోపేతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయుడు, చైర్మన్ సి.ఎమ్ సురేష్, వైస్ చైర్మన్ మాల నర్సింహులు, కౌన్సెలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ తో గర్భాశయ క్యాన్సర్ నివారణ... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**తల్లితండ్రుల ఆమోదంతో కౌమార దశ బాలికలకు హెచ్.పి.వి. టీకాలి**
**దేశ, విదేశాల్లో నర్సింగ్ విద్యార్థినులకు మంచి డిమాండ్లి**
**హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్**
**ఖమ్మం, వుదయం బ్యూరో మార్చి -08:**

హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ తో మహిళలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఖమ్మం జనరల్ ఆసుపత్రి లోని రేడియాలజీ హబ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ, మహిళలకు వచ్చే గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం వ్యాక్సిన్ వచ్చిందని అన్నారు. కౌమార బాలికలకు హెచ్.పీ.వి. టీకా అందించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే గర్భాశయ క్యాన్సర్ ను కట్టడి చేసే అవకాశం ఉంటుందని, ఒకే మోతాదులో ఇవ్వనున్న హెచ్.పి.వి. టీకా గర్భాశయ క్యాన్సర్ నుండి రక్షణ కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని, టీకా సురక్షితమైనదని, ఖమ్మం జిల్లాలో ఉన్న బాలికలకు తల్లిదండ్రుల ఆమోదంతో ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా హెచ్.పీ.వి. టీకా వేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. హెచ్.పీ.వి.



టీకా వేసుకోవడం వల్ల కలిగే లాభాలను తల్లిదండ్రులకు విస్తృతంగా వివరించి, అధిక సంఖ్యలో బాలికలకు టీకా అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. అనంతరం బిఎస్సీ నర్సింగ్ విద్యార్థినులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, హెల్త్ కేర్ లో నర్సులకు ప్రస్తుతం బాగా డిమాండ్ ఉందని తెలిపారు. ఆసుపత్రిలో పని చేసే అవకాశాలు మాత్రమే కాకుండా మన దేశంలో రోజు రోజుకు వృద్ధులను చూసుకునేందుకు నర్సుల అవసరం పెరుగుతోందని అన్నారు. చదువుకునే సమయంలో ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో నర్సులు కొంత కాలం పని చేయడం వల్ల వారికి మంచి అనుభవం కలుగుతుందని, గ్రామీణ ప్రాంతంలో పరిస్థితులు గురించి అవగాహన పొంది భవిష్యత్తులో విధుల నిర్వహణ సమయంలో మెరుగ్గా పనిచేయగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, ఆర్ఎంఓ డా. రాంబాబు, డా. రాజేంద్రప్రసాద్, వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కుంట్ల మున్సిపాలిటీలో హ్యాపీ సండే...

***అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...***
***మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి...***
***మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్***



కోరుట్ల మార్చి 08 (వుదయం ప్రతినిధి) మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ శ్రీదేవి జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఇలా ఆదేశాల మేరకు ప్రజాపాలన పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికల భాగంగా కోరుట్ల మున్సిపల్ కార్యాలయం వద్ద హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ఇట్టి వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కమిషనర్ రవీందర్ వైస్ చైర్మన్ మహమ్మద్ షాహిద్ ఉల్ అహ్మద్ పలువురు వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా మహిళా కౌన్సిలర్లు సిబ్బందికి మ్యూజికల్ చైర్ పోటీలు మహిళల్లో ఉత్సాహాన్ని నింపాయి అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మున్సిపల్ చైర్పర్సన్ కమిషనర్ వైస్ చైర్మన్ పలువురు కౌన్సిలర్లు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు ప్రతి మహిళా ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు అనంతరం చైర్పర్సన్ తిరుమల వసంత మాట్లాడుతూ నేటి మహిళలు పైలెట్లుగా డాక్టర్లుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని మహిళలు అన్ని రంగాల్లో గుర్తిస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందని సూచించారు మహిళల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు అనంతరం కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ సృష్టికి మూలమైన మహిళలకు సమాజంలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని పిల్లలకు చిన్నతనం నుండే సాంప్రదాయాలను పర్యావరణ స్పృహను నేర్పించాలని సూచించారు అధికారులు విధి నిర్వహణలో బిజీగా ఉన్న సభ్యుల సహకారం వల్లే ప్రశాంతంగా పని చేయగలుగుతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కమిషనర్ రవీందర్ వైస్ చైర్మన్ మహమ్మద్ షాయద్ అహ్మద్ కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మధిర సేవా సమితి ఆధ్వర్యంలో సేవామూర్తులకు ఘన సత్కారం.

**మధిర సేవా సమితి సేవలు అభినందనీయం:మిర్యాల వెంకటరమణ గుప్తా,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.**

మధిర మార్చి 8,వుదయం ప్రతినిధి,మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మధిర సేవా సమితి ఆధ్వర్యంలో సమాజ సేవలో అహర్నిశలు కృషి చేస్తున్న సేవామూర్తులైన మహిళలను ఘనంగా సత్కరించారు.ఆదరణ సేవా ఫౌండేషన్ నిర్వాహకులు నిస్సి హరిణి,ఆర్కే ఫౌండేషన్ అనాధాశ్రమం నిర్వాహకులు దోర్నాల జ్యోతి,మదర్ థెరిస్సా సేవాసదనం నిర్వాహకులు నల్లపు స్వర్ణ లను శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి ప్రత్యేకంగా సన్మానించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా, మధిర సేవాసమితి ప్రధాన కార్యదర్శి ముప్వా రామకృష్ణ, కోశాధికారి లింగంపల్లి అప్పారావు మాట్లాడుతూ మధిర సేవాసమితి నిర్వహించే సేవా కార్యక్రమాలు అన్ని సామాజిక వర్గాలకు చేరుతున్నాయని అందరికీ ఉ





పయోగపడుతున్నాయని కొనియాడారు.సమాజంలో అనాధలు,నిరాశ్రయులు, అశ్రయహీనులకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఈ మహిళలు నిజమైన సేవామూర్తులని కొనియాడారు.వారి సేవా భావం సమాజానికిస్ఫూర్తిదాయకమని, మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తున్నారని పేర్కొన్నారు.మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సేవలను గుర్తించి సత్కరించడం గర్వకారణమని తెలిపారు.సమాజ సేవలో మహిళల పాత్ర మరింత విస్తరించాలని ఆకాంక్షిస్తూ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలుతెలియజేశారు.ఈకార్యక్రమంలో అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు,యర్రా లక్ష్మణరావు,మహంకాళి వెంకట శ్రీనివాసరావు,వందనపు శ్రీనివాసరావు, నంబూరి మురళీకృష్ణ,చల్లా సత్యనారాయణ,వేమిరెడ్డి పిచ్చిరెడ్డి ,ఏలూరి దుర్గాప్రసాద్, కాజా చక్రం,నేరెళ్ల శ్రీనివాసరావు,దాచేపల్లి రాము,ఓట్టె సైదులు,జల్లా రాధాకృష్ణమూర్తి,చలువాది కృష్ణమూర్తి ఆర్టీసీ,కొత్తూరు నరసింహారావు,దోర్నాల రామకృష్ణ,వేముల నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

